పడకేసిన పారిశుధ్యం

- చొక్కన్నపల్లిలో అధ్వానంగా అంతర్గత రహదారులు
- రోడ్లపై నిలిచిన మురు గునీరు
- పట్టిం చుకోని అధికారులు, ప్రజాప్ర తినిధులు

వెల్దండ, సెప్టెంబర్ 29 : వామ్మో... దోమల బెడదతో తట్టు కోలేము అంటూ వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామస్తులు లబోదిబోమంటున్నారు. మండల పరి ధిలోని చొక్కన్నపల్లిలో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు సీసీరోడ్లకు ఇరు వైపులా నీరు నిలిచి మురుగు కుంటలుగా మారాయని గ్రామస్తులు ఆరో పిస్తున్నారు. 6నెలల కిందట సీసీ రోడ్డు వేశారని, అయితే రోడ్డుకు ఇరు వైపులా మట్టి వేయక పోవడంతో గోతులుగా మారి వాన నీరు నిలిచి దోమలు అధికమై రాక పోకలు నిలిచిపోయాయన్నారు. స్కూల్ బస్సు రావడానికి వీలు లేక పోవడంతో బడికి వెళ్లే చిన్నారులకు ఇబ్బం దులు ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమలు అధిక మైన రాత్రివేళల్లో నిద్ర పోనివ్వడం లేదని, చిన్నారులు రోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దోమల బాధ నుంచి విముక్తి కల్పిం చాలని కోరుతున్నారు.

సమస్యలను పరిష్కరిస్తా..

చొక్కన్నపల్లి గ్రామంలో నెల కొన్న సమస్యలు తన దృష్టికి రాలేదు. గ్రామంలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

- గిరి, పంచాయతీ కార్యదర్శి, వెల్దండ జీపీ

సీసీ రోడ్డుకు మట్టి పోయ కపోవడంతో గుంత లుగా మారిన వాన నీరు

రోడ్డుపై నిలిచిన మురు గునీరు

విషజ్వరాలు వస్తున్నాయి

దోమలు అధికమై విషజ్వరాల భారిన పడుతున్నాం. రోడ్డుపై మురుగు నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నాసిరకంగా ఉండడంతో వర్షాలు కురి సినప్పుడల్లా నీరు ఇండ్లలోకి వస్తున్నాయి. వెంటనే డ్రైనేజీ నిర్మిం చాలి. సీసీ రోడ్డుకు ఇరు వైపులా మట్టి పోయిం చాలి.

- కొమ్ము రమేశ్, చొక్కన్నపల్లి, వెల్దండ

మురుగునీరుతో అధిక దోమల వ్యాప్తి

సీసీ రోడ్డుకు ఇరు వైపులా మట్టి వేయక పోవడం వల్ల మురు గునీరు నిలిచి దోమలు అధికమయ్యాయి. రాత్రివేళల్లో దోమలు ఇండ్లలోకి వస్తుండడంతో నిద్ర లేకుం డాపోతున్న. దోమలుకాటు వేయడంతో రోగాలు భారిన పడే ప్రమాదం ఉంది. చిన్నారులకు విషజ్వరాలు ప్రబలుతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి.

- ఈదులపల్లి శ్రీనివాసులు ,చొక్కన్నపల్లి,

పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తా

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాఠశాల మరమ్మతు పనులను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లా పుల్, సెప్టెం బ్ 29 : కొల్లా పుల్ నియో జకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన నిధుల నుంచి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తానని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం కొల్లా పుల్ పట్ట ణంలోని రాణి ఇందిరాదేవి ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాల అభివృద్ధికి మంత్రి జూపల్లి గతంలో నిధులను కేటా యించారు. దీంతో పాఠశాల మరమ్మతు పనులను ఆయన పరి శీంచి పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తే దారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ విద్య ద్వారానే విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని కొల్లా పుల్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలో పేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్య క్రమంలో కొల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలల పూర్వ విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతిని ధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

ఏవోను సన్మానిస్తున్న ఎస్సై జగన్‌మోహన్, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి

లింగాల, సెప్టెం బ్ 29 : విధులపై అంకితభావంతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రైతువేదికలో ఇటీవల బదిలీపై వెళ్లిన మండల వ్యవ సాయ ధికారి నాగార్జున డ్డికి శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఉద్యోగ విధుల్లో బదిలీ సహజమేనని, ఉద్యోగులు ఎక్కడ పనిచే సిన విధులపై నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటు సేవాభావా ధృక్పతంతో పని చేయాలన్నారు. విధులకు తమవంతు న్యాయం చేసినప్పుడే మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. కార్య క్రమంలో ఎస్సై జగన్‌మోహన్, వైద్యాధికారి శివశంకర్, గిరి జన ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడు శంకర్‌రా థోడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొండల్‌రావు, మాజీ వైస్ ఎంపీపీలు నారాయ ణగౌడ్, కిషన్‌నాయక్, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సుధీర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బాల్‌రా జగౌడ్, ఆయా పార్టీల నాయకులు నాగేశ్వర్‌రావు, రాజు, లక్ష్మణ్‌నాయక్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, ఇందిరమ్మ, బాలాజీ, ఎల్లేశ్, మల్లేష్, సీవో పాండు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు శశిధర్

బిజినేపల్లి, సెప్టెం బ్ 29 : హిందూ ధర్మ పరిరక్షణ ప్రతిఒక్కరిపై ఉందని వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు శశిధర్ అన్నారు. ఆదివారం మండలంలోని వట్టెంగ్రామంలోగల వెంక టేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో విశ్వ హిందూ పరిషత్ విస్తృత స్థాయి సమావేశం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలనే అంశాన్ని వివరించారు. తిరుపతిలో వెంకన్న ప్రసాదం కల్తీ విషయంపై ధర్మపరిర క్షణలో యువతపాత్ర వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షుడు శివయ్యగౌడ్, తిరుపతయ్య, నారాయణరెడ్డి ఉన్నారు.

3 నుంచి ఓపెన్‌స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు

- నాగర్‌కర్నూల్ డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 29 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లిమెంటరీ పరీక్షలను అక్టో బ్ 3 నుంచి 9వతేదీ వరకు నిర్వ హిం చున్నట్లు డీఈవో గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీ, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను నాగర్‌క ర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ సప్లి మెంటరీ పదో తరగతి పరీక్షలకు నాగర్‌క ర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ సప్లి మెంటరీ పరీక్షలకు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు డీఈవో తెలిపారు. అక్టోబర్ 16వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహి స్తాయని తెలిపారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయా షెడ్యూల్‌లోని పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయా మండలాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ల వద్ద ఉన్న హాల్ టికెట్లను తీసు కోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు నాగర్‌క ర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివ ప్రసాద్‌ను సంప్రదించాలని సూచించారు.

పోయినవి
తేది:29-09-2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ అయిన వల్లెపు జగపతి తండ్రి లక్ష్మయ్య, వయస్సు 49సం॥లు, నివాసం అచ్చంపేట గారు తేది 26-09-2024 రోజున అచ్చంపేట బస్‌స్టాండ్ నుండి హైద్రాబాద్ Yజంక్షన్ వైపు వెళ్ళుచుండగా మార్గ మధ్యములో తన వెనుక ప్యాంట్ జేబులో నుండి పర్సు పడిపోయినది. ఆ పర్సులో కొంత నగదు మరియు ఆధార్‌కార్డు, Motorcycle R.C (CBZ Extreem) కలదు. దాని నెంబర్ AP 29 BH 4588. ఆ రోజు నుండి ఇప్పటి వరకు వెతికినాడు, కాని దొరకలేదు. కావున ఎవరికైన పర్సు దొరికినచో నా క్లయింట్ సెల్ ఫోన్ నెం. 9908884890 కు తెలియజేయ వలసినదిగా కోరనైనది. లేదా క్రింద తెలియజేసిన అడ్రస్‌కేట్ అడ్రస్‌కు తెలియజేయగలరని మనవి.
B. VENKAT SETTY
Advocate / Notary
20-20, Teachers Colony, Achampet, Nagarkurnool Dist.

మహిళా హక్కులకోసం ఉద్యమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి

నాగర్‌కర్నూల్, సెప్టెం బ్ 29 : మహి ళ హక్కుల కోసం ఉద్య మించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్‌క ర్నూల్‌లోని సింగిల్‌విండో కార్యాలయ సమావేశ హాల్లో 5వ మహిళా సంఘం మూడో జిల్లా మహాస భ్రు జిల్లా అధ్య క్షురాలు నిర్మల అధ్య క్షతన నిర్వహిం చారు. ఈ మహాస భ్రో ముందుగా ఐద్వా మహిళా సంఘం పతాకాన్ని జిల్లా సీనియర్ నాయకురాలు వెంకట మ్మ ఆవిష్కరిం చారు. అనంతరం మహాసభలో ప్రారంభం గా ఉపన్యాసం చేశారు. మహి ళ హక్కుల కోసం, రక్షణకో సం కనీస పని తేనం, కుటీర పరిశ్రమల కోసం ఉపాధి కల్పనకోసం ఐక్యంగా మహి ళందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొన్ని మాత్రమే అమలు చేస్తున్నాదని, కేంద్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయలేదని స్వేచ్ఛను హరిస్తున్నదని, ప్రజా స్వామ్య హక్కులను కాలరాస్తున్నదని ఆమె ధ్వజమెత్తారు. మహి ళు స్వతంత్ర్యంగా ఎదిగేం దుకు చైతన్యం కావాలని ఆమె కోరారు. దేశంలో రాష్ట్రంలో మహిళా హక్కుల కోరం ఐద్వా ప్రజాతంత్రంగా ఎది గేందుకు చైతన్యం కావాలని ఆమె కోరా రు. దేశంలో రాష్ట్రంలో మహిళా హక్కులకోసం ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం పనిచేస్తున్నదని, లక్షలాది సభ్యత్వం కలిగి సమస్యలపై పోరాట కార్య క్రమాలను నిర్వ హిస్తూ మహి ళును రాష్ట్రంలో జిల్లాలో అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నదని ఆమె వివరించారు. గత మూడేండ్ల నుంచి జరి గిన కార్యక్రమాలను సమీక్ష చేసు కొని భవి ష్యత్తు కార్యాచరణ చేపట్టేందుకు ఈ మహాస భ్రును నిర్వహించుకుంటున్నామన్నా రు. నాగర్‌క ర్నూల్ జిల్లా ఐద్వా కమిటీ గణనీయంగా కృషి చేస్తున్నదని ఈ కృషిని కొనసాగిస్తూ మహిళా సంఘం అభివృద్ధి కోసం విస్తృతమ య్యేందుకు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో ఉద్యమాలను ఉధ్రుతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంది కొండ గీత, ఉపా ధ్య క్షురాలు వెంకటమ్మ, సునీత, శ్రీలక్ష్మి, దీప, సంధ్య, ఈశ్వరమ్మ, చెన్నమ్మ వివిధ మండలాల మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగ మేళా

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 29 : హెచ్‌సీఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్‌బోర్డు నోడల్ ఆఫీసర్ వెంకటరమణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. 2022-23, 24 విద్యా సంవత్సరంలో బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ, ఒకేషనల్ పూర్తిచేసిన వారు అర్హులన్నారు. 75శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు సెప్టెంబర్ 30వ తేదీన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నాగర్‌కర్నూల్‌లో మెగా జాబ్‌బేళా నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదోతరగతి మెమో, ఇంటర్‌మెమో, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫొటో, ఆండ్రాయిడ్ ఫోన్‌తో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 8317638406 నెంబర్‌లో సంప్రదిం చాలన్నారు.

పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

చార కొండ, సెప్టెంబర్ 29 : ఎన్నికల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూ.2 లక్షలు రుణం తీసుకున్న రైతులందరికీ ఎలాంటి షర తులు లేకుండా రుణమాఫీ చేసి ఇచ్చినమాట నిల బెట్టుకోవాలని సీపీఐ జిల్లా నేత చిలువేరు శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షలు పైగా ఉన్న రైతులకు రుణమాఫీకి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఆరు గ్యారెం టీల్లో పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.

పేదల సమస్యలపై రాజీలేని పోరాటం

కొల్లా పుల్, సెప్టెం బ్ 29 : పేదవర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం రాజీలేని పోరాటాలు నిర్వ హిస్తాలేదని సీపీఎం గ్రామ కార్యదర్శి ఆశోక్ అన్నారు. ఆదివారం విలేకరుల సమా షేంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పాల మూరు జిల్లాలోనే కమ్యూనిస్టు ఉద్యమానికి ముక్కిడిగుండం గ్రామం పురి టిగడ్డ అని ఇలాంటి గ్రామానికి గ్రామశాఖ కార్యదర్శిగా తనను ఎన్నుకున్నం దుకు సీపీఎం పార్టీ నాయకత్వానికి, పార్టీ సభ్యులకు ధన్యవా దాలు తెలిపారు. నల్లమలకు అతి సమీపంలో ఉన్న ముక్కిడిగుండంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిపై ప్రజా పోరా టాలు నిర్వ హిస్తాకుని పేర్కొన్నారు.

విదేశీ విద్యకు చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న వెంకటయ్యగౌడ్

వెల్దండ, సెప్టెంబర్ 29 : మండల కేంద్రానికి చెందిన మిర్యాల రాజు అనే విద్యార్థి విదేశాల్లో విద్యనభ్యసించడానికి వెళ్తున్నాడు. అయితే ఆర్థికంగా ఇబ్బం దులు పడుతుండగా విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ ఆదివారం విద్యార్థి ఇంటికి వెళ్లి తనవంతుగా సాయంగా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. పేద విద్యార్థులకు సహకారం అంది స్తానన్నారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

1న మామిడి రైతులకు శిక్షణ

కోడేరు సెప్టెంబర్ 29 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మామిడి రైతులకు వచ్చేనెల 1వ తేదీన నర్సాయపల్లిలో రైతు వేదికలో ఉదయం 9గంటలకు శిక్షణ, అవగాహన కార్య క్రమం నిర్వహించనున్నట్లు కొల్లాపూర్ డివిజన్ ఉద్యానవన శాఖాధికారి లక్ష్మణ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మామిడితోటల్లో పూతదశకు ముందుపూత సమయంలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన, పరిశ్రమ అధికారితో పాటు పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు హాజర వ్తారని తెలిపారు. మండలంలోని అన్నిగ్రామాల మామిడి తైతులు పాల్గొని సందేహాలను నివృత్తి చేసు కోవాలని కోరారు.

2న సుదర్శన్‌రావు స్మృతిసంచిక ఆవిష్కరణ

నాగర్‌క ర్నూల్, సెప్టెం బ్ 29 : స్వా తంత్ర్య సమర యోధుడు పెంటమరాజు సు దర్శన్‌రావు స్మృతి సంచిక 'మన గాంధీ' అ క్టోబర్ 2వ తేదీన కార్యక్రమం నిర్వహిస్తామని పుట్టపాగ మహేంద్రనాథ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు ఆవిష్కరణ జరుగుతుందని నెలపొడుపు సాహిత్య సంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి సమర యోధుడు, జాతీయోన్నత పాఠశాల కార్యదర్శి, మార్కెట్ కమిటీ మొదటి చైర్మన్ శ్రీపురం గ్రామసర్పం చూ, వివిధ సేవలందించి అనేక సామాజిక సంఘ సంస్కర ణలకు ఉద్య మించి న సుదర్శన్‌రావు జీవితచరిత్రను ఒక పుస్తకంగా తీసు కొచ్చామని తెలిపారు. సినీ రచయిత పరిశోధకుడు రమేశ్‌బాబు సంపాదకత్వంలో వచ్చిన మనగాంధీ పెంటమరాజు సుదర్శన్‌రావు స్మృతి సంచిక ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్, ఎంపీ మల్లు రవి తదితరులు హాజర వ్తారని తెలిపారు.

మైనింగ్ పనులను అడ్డుకుంటే చర్యలు

- అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు

బల్మూరు, సెప్టెం బ్ 29 : మైలారం శివారులో జరు గుతున్న మైనింగ్ పనులను అడ్డుకుంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుం టాకుని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. మైనింగ్‌శాఖ అధికారులకు పనులను చేసేందుకు అన్ని అనుమ తులు ఉన్నందున గ్రామస్తులు అడ్డుకోవడానికి ప్రయత్నం చేయొద్దన్నారు. పనులను అడ్డుకోవ డానికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై మైనింగ్ అధికారి వేణు ఫిర్యాదు మేరకు కొందరిపై కేసు నమోదు చేశామని ఎస్సై గురుస్వామి తెలిపారు. ఆనంతరం సీఐ రవీందర్, ఎస్సై మైనింగ్ వద్ద వెళ్లి పరి శీంచారు.

గ్రంథాలయ చైర్మన్ కలిసిన నాయకులు

అచ్చం పేట రూరల్, సెప్టెంబర్ 29 : ఇటీవల జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా రాజేందర్‌ను ఆదివారం ఆటో యూనియన్ నాయకులు ఆదివారం కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానిం చారు. అనం తరం వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెంట పనిచేసి నల్లమలలో ఉద్యమకారులకు ఉండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ తాలూకా అధ్యక్షుడు మహ బూబ్‌అలీ, నాయకులు శ్రీరాంనాయక్, వెంకటేశ్, రాంచంద్రయ్య, రాములు, రాజు, రామస్వామి పాల్గొన్నారు.

వనరుల పరిరక్షణ జీవవైవిధ్యంపై అవగాహన ఉండాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

రైతు లకు వ్యవ సాయ సామ గ్రిని అంద జేస్తున్న ఎమ్మెల్యే వంశీ కృష్ణ

అమ్రాబాద్, సెప్టెం బ్ 29 : పంటల జన్యువనరుల పరిరక్షణ జీవ వైవిధ్యంపై రైతులు అవగా హన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని మన్ననూర్ వనమాలిక అటవీ విశ్రాంతి భవనంలో జాతీయ మొక్కలజన్యు వనరుల బ్యూరో ప్రాంతీయ స్థానం రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జంటల జన్యు వనరుల పరిరక్షణ జీవవైవిధ్య ప్రదర్శన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముఖు జ్యోతి ప్రజ్వళను చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతుకు సహజ వనరుల పరిరక్షణ వాటి విని యోగంపై పూర్తి అవగా హన కలిగి ఉం డాలని అందుకు పంటల్లో ఉపయో గించే సహజ సిద్ధమైన ఎరు వులు వాడాలని అదేవి ధంగా పంటలోని చెత్తను కాల్చడం ద్వారా కలిగే లాభన ష్టాలను, వాతావరణ కాలు ష్యాన్ని గురించి వివరిం చారు. సమగ్ర పోషణ యాజమాన్య, నీటి యాజమాన్య పద్ధతులు, బిందుసేద్యంతో పంటల సాగువి ధానం, భూగర్భజలాలు అడుగం టిన సందర్భాల్లో నీటిఎద్దడిని ఎదుర్కొనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు అవసర మైన వ్యవ సాయ సామగ్రిని అంద జేశారు. చిరుధాన్యాల ఎగ్జిబి షన్‌ను ప్రారంభించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పదరలో రైతువేదిక వద్ద ఆదివాసి చెంచు గిరి జుల కోసం ప్రత్యేక ఆధార్‌సెంటర్‌ను పరి శీంచి అర్హులకు కుల, స్థానికత, జనన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో మాధవి, తాసీల్దార్ సురేశ్‌బాబు, ఎమ్మార్వై శేఖర్, ఎంపీడీవో బాల చుదర్, కార్యదర్శి అశోక్, అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 5న గద్దర్ విగ్రహావిష్కరణ

అమ్రాబాద్, సెప్టెంబర్ 29 : మన్ననూర్‌లో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అక్టోబర్5వ తేదీన ఉంటుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదివారం తెలిపారు. కార్య క్రమానికి మంత్రులు, ఎమ్మెల్యే లు, ప్రజాప్ర తినిధులు పాల్గొం టున్నారని తెలంగాణ బి డ్డలు పౌరులు విగ్రహావిష్కర ణను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి రాములు

నాగర్‌క ర్నూల్, సెప్టెం బ్ 29 : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఉద్యో గులను పర్మినెంట్ చేసేంత వరకు వారికి అండగా పోరా టాలు చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర కోశా ధికారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ఒప్పంద పొరుగు సేవల పేరుతో ఉద్యోగులను నియమించుకొని వారితో వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును సరైంది కాదని విమర్శిం చారు. అత్యున్నత న్యాయస్థానం సైతం సమానపనికి సమాన వేతనాన్ని ఇవ్వాల్సిందేనని, అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చినా పాటించకుండా ప్రభుత్వాలు ఉద్యోగులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వాలు అంద జేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సాధారణ పరిపాలన విభాగాల్లో చురుకుగా పాల్గొంటూ దేశ రాష్ట్ర పురోగతిలో కీలకపా త్ర పోషిస్తున్న ఒప్పంద పొరుగు సేవల ఉద్యో గులను నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఎన్ని ఆందో ళ కార్య క్రమాలు నిర్వ హించినా ప్రభుత్వాలు ప ట్టించుకోవడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ బోనస్ గ్రాట్యూటీ అపాయిట్‌మెంట్ లెటర్స్ ఇవ్వకుండా గుర్తింపుకార్డులు ప్లేస్‌లో అందజేయకుండా వారిని దోచుకుం టున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపా ధ్య క్షురాలు జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధంపర్వతాలు, ఈ శ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య, మల్లేశ్, దశరథం, అశోక్ పాల్గొన్నారు.

సైబర్‌క్రైంపై అప్రమత్తంగా ఉండాలి

కొల్లా పుల్, సెప్టెం బ్ 29 : సైబర్‌క్రైంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్లా పుల్ ఎస్సై హృషికేశ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరి జ్ఞానంతో మోసాలు ఎక్కువ జరు గుతున్నాయని వాటిపట్ల అవగాహన పెంచుకోవాలని సూచిం చారు. ఫోన్‌కాల్, ఓటీపీ, ఎస్ఎంఎస్ ద్వారా సోషల్ మీడియా లింక్‌ల ద్వారా అకౌంట్‌లో ఉన్న డబ్బులను సైబర్ నేరస్తులు కొల్ల గొడుతున్నారని పేర్కొన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసు కోవాలో వివరించారు. అనుమానాస్పదంగా మీ వివరాలను అడిగిన వారి గురించి పోలీసులకు తెలపాలన్నారు. సైబర్‌నేరం జరి గినప్పుడే వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

చారకొండ, సెప్టెం బ్ 29 : ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందజేస్తున్న రుణసౌకర్యాలు సద్వినియోగం చేసు కొని, తిరిగి సకాలంలో చెల్లించాలని సింగిల్‌విండో చైర్మన్ గురువయ్యగౌడ్ అన్నారు. ఆదివారం పీఏసీసీఎస్ కార్యాలయంలో మహా జనసభ సమావేశం నిర్వహిం చిమాట్లాడారు. మండలంలో 656 రైతులకు 363 మంది రూ.కోటి75ల క్షు48వేలు రుణమాఫీ అయిందన్నారు. సమావేశంలో విండో వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అచ్చంపేట టౌన్, సెప్టెం